మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మన ఖర్మ.. ఏమీ చేయలేం!

400 ఎకరాల్లో చెట్లు కొట్టేస్తరా?

సెంట్రల్ వర్సిటీ భూముల వేలంపై దర్శకుడు నాగ్‌అశ్విన్

› 3

నిజం దాచినందుకు కోటి జరిమానా!

రాష్ట్ర హైకోర్టు సంచలన తీర్పు

వాస్తవాలు తొక్కిపెట్టిన పిటిషనర్‌కు శిక్ష

న్యాయస్థానాలనే తప్పదోవ పట్టిస్తారా?

పిటిషనర్ తీరుపై జడ్జి ఆగ్రహం

› 3

బుధవారం WEDNESDAY 19.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 283 ‖ వెల (Price) రూ.6.50 | పంచమి

బుధవారం, సూర్యోదయం: 6-21, సూర్యాస్తమయం: 6-27. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి రాత్రి 12-37 వరకు. నక్షత్రం: విశాఖ రాత్రి 8-50 వరకు. వర్జ్యం: రాత్రి 1-16 నుంచి రాత్రి 3-03 వరకు. రాహుకాలం: పగలు 12-23 నుంచి పగలు 1-54 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-59 నుంచి పగలు 12-48 వరకు. అమృతకాలం: ఉదయం 10-56 నుంచి పగలు 12-44 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

తెలంగాణ ఇమేజ్.. నేషనల్ డ్యామేజ్

చరిత్రకాలం నుంచి ఇప్పటిదాకా తెలంగాణ ధనికరాష్ట్రం. ఈ వాస్తవాన్నే కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టిన నాటి నుంచి నేటిదాకా పదే పదే చెప్పేవారు.. తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ వృద్ధిరేటు సాక్షిగా తెలంగాణ ఎంత సుసంపన్నమైనదో ఆయన ప్రపంచానికి చాటి చెప్పారు. తద్వారా తెలంగాణ పరపతి పెంచడంతోపాటు భారీ ఎత్తున పరిశ్రమలను ఆకర్షించారు.

ఈ వ్యూహం తెలియని కాంగ్రెస్ నేతలు ఆయనను తప్పబట్టేందుకు, బోనులో నిలబెట్టేందుకు తెలంగాణ అప్పల పాలైందంటూ కొత్తరాగం అందుకున్నారు. ఢిల్లీ మీడియా సమావేశాల్లోనూ, జాతీయ చానళ్ల ఇంటర్వ్యూలోనూ ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా కేసీఆర్ పాలనను తిట్టడం కోసం తెలంగాణ రుణగ్రస్తమైందని, మూలధనం లేదని మాట్లాడారు. దీంతో తెలంగాణ ఇమేజ్ నేషనల్ లెవల్‌లో డ్యామేజ్ అయ్యింది. కేసీఆర్ పరిపాలన సాగిన పదేండ్లపాటు తెలంగాణ నేషనల్ సెలబ్రేషన్‌గా నిలిస్తే, మొన్న ఇండియాటుడే కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ చేసిన వ్యాఖ్యతో తెలంగాణ ఇమేజ్‌కి నేషనల్ లెవల్‌లో డ్యామేజ్ జరిగింది. గత పదిరోజులుగా ఏ జాతీయస్థాయి పత్రికను తిరగేసినా లేదా మీడియా చానళ్లను చూసినా తెలంగాణ పేరు ప్రతిష్టలను దెబ్బతీసే వార్తలే కనిపిస్తున్నాయి.

National Headlines

- ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి తెలంగాణ
- ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొన్న తెలంగాణ
- ఎండిపోయిన పంటలకు కేరాఫ్ తెలంగాణ
- రైతుల ఆత్మహత్యల అడ్డాగా తెలంగాణ
- కంపెనీలు మల్లిపోతున్న రాష్ట్రంగా తెలంగాణ
- కుంభకోణాలకు కేరాఫ్‌గా తెలంగాణ
- అభివృద్ధి ప్రాజెక్టులు పడకేసిన తెలంగాణ..

› 7

పరువు తీసిన సీఎం.. ఏకిపారేస్తున్న జాతీయ మీడియా

రూ.500 కోట్లను కూడా పెట్టలేం

ఎన్నికల బరిలోకి దిగాక వెనుకబడకుండా ఉండాలంటే పరుగెత్తాల్సిందే. ఈ క్రమంలోనే హామీలు ఇచ్చాం. ప్రభుత్వం తరపున కనీసం రూ.500 కోట్లను కూడా మౌలిక వసతులకు, పెట్టుబడులకు ఖర్చు చేయలేని పరిస్థితి ఇప్పుడు నెలకొన్నది.

- ఈ నెల 8న 'ఇండియా టుడే' కాంక్లేవ్‌లో రేవంత్

- మొన్నటివరకు తెలంగాణ రికార్డుల వార్తలు
- ఇప్పుడు జాతీయ మీడియాలో 'సీన్ రివర్స్'
- అప్పులు, రైతు గోస, స్కామ్‌లు, వెళ్లిపోతున్న కంపెనీలు అంటూ కాంగ్రెస్ పాలనపై వార్తలు
- సీఎం అప్పుల వ్యాఖ్యలతో బయట చులకన
- పరపతి గాల్లోకలిసిందన్న పారిశ్రామికవేత్తలు

అందుకే కంపెనీలు బయటకు..

ఇంట్లో ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ, ఇంటిపెద్ద వాటిని చక్కబెట్టాలిగానీ సంసారాన్ని బజారున పెడ్తరా? ఇప్పుడు సీఎం రేవంత్ వ్యవహారం కూడా అలాగే ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మౌలిక వసతులకు ఏమాత్రం నిధులను కేటాయించే పరిస్థితిలో లేమని ముఖ్యమంత్రే స్వయంగా ప్రకటిస్తే, కొత్త కంపెనీలు రాష్ట్రానికి ఎలా వస్తాయి? యువతకు ఉపాధి ఎలా లభిస్తుంది? అందుకేనేమో తెలంగాణ నుంచి కంపెనీలు వేరే రాష్ట్రానికి తరలివెళ్తున్నాయి.

- రతన్ మిశ్రా, ఏంజెల్ ఇన్వెస్టర్, బెంగళూరు

తెలంగాణ దారిలోనే..

ఉద్యోగులకు జీతాలు చెల్లించలేక రూ.4 వేల కోట్లు ఆర్‌బీఐ నుంచి రుణం తీసుకున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి బయటపెట్టారు. ఇప్పుడు తెలంగాణ దారిలోనే కర్ణాటక భారీగా అప్పులు చేస్తున్నది.

- ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ పాయ్ (రేవంత్‌పై టైమ్స్‌నౌ కథనాన్ని ఉటంకిస్తూ..)

ఆచితూచి మాట్లాడాలి

రాష్ట్ర ఆర్థిక స్థితి, ప్రభుత్వం చేపట్టబోయే కొత్త ప్రాజెక్టులు, తీసుకొంటున్న విధాన పరమైన నిర్ణయాలను బట్టే రాష్ట్రానికి పరిశ్రమలు క్యూకడతాయి. ఈ అంశాలపై ప్రభుత్వ పెద్దలు ఆచితూచి ప్రకటనలు చేయాల్సిన అవసరం ఉన్నది.

- సాయికాంత్ యువ పారిశ్రామికవేత్త

నేడే రాష్ట్ర బడ్జెట్

రూ.3.10 లక్షల కోట్లుగా అంచనా

ఉదయం 9.30కి మంత్రివర్గ భేటీ

11.14కు ప్రవేశపెట్టనున్న భట్టి › 6

మండలి ముందుకుతేనున్న దుద్దిళ్ల

పడిపోయిన రాబడి!

రిజిస్ట్రేషన్ల ఆదాయంలో ఇప్పటివరకు 8వేల కోట్ల లోటు

రియల్ ఎస్టేట్ చతికిలపడి అనుకున్న లక్ష్యాన్ని చేరని శాఖ › 6

2,500 కోట్లు తగ్గిన మద్యం రాబడి

సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలోని పలు తండాల్లో ఎండిన పంటలను మంగళవారం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళారైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. సర్కారు నీళ్లిస్తమంటేనే పంటలేశామని, ఇప్పుడు కండ్లముందే ఎండిపోయిందని వారు వాపోయారు.

మాట తప్పినోళ్లు కనిపిస్తే..

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం సుంగపూర్‌లో తాగునీటి అవస్థకు నిదర్శనం ఈ చిత్రం. 1500 వరకు జనాభా ఉన్న ఆ గ్రామం పొరుగున ఉన్న కొలాంగూడలోని ఓ చేతిపంపు, గోండుగూడ అటవీప్రాంతంలోని మరో చేతిపంపుపై ఆధారపడి గొంతు తడుపుకొంటున్నది. ప్రజలు కిలోమీటర్లు నడిచి వెళ్లి ఇలా నీళ్లు తెచ్చుకుంటున్నారు.

మేమే వాళ్ల బట్టలిప్పి కొడ్తం

- ఓట్లకోసం వస్తే రోడ్డుమీద నిలబెడ్తం
- నీళ్ల కోసం కొట్లాటకు అసెంబ్లీకొస్తం
- సర్కారు నీళ్లిస్తమంటేనే పంటలేసినం
- కాంగ్రెస్‌ను నమ్మి నిండా మునిగినం
- ఎకరాలకు ఎకరాలు ఎండిపోయింది
- అప్పుల పాలైనం.. ఏడుపే మిగిలింది
- మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి ఎదుట పెన్‌పహాడ్ మండల రైతుల ఆక్రోశం
- ఇప్పటికైనా నీళ్లిస్తే ఉత్తమ్ కాళ్లు కడిగి నెత్తిన పోసుకుంటానన్న జగదీశ్‌రెడ్డి

నల్లగొండ ప్రతినిధి, మార్చి 18(నమస్తే తెలంగాణ) : 'పంటలెండిన బాధలో కడుపుమండి తిట్టినోళ్లను బట్టలిప్పించి కొడుతమనుడు కాదు.. మాట తప్పిన కాంగ్రెసోళ్లు కనిపిస్తే మేమే బట్టలిప్పించి కొడుతం.. ఓట్లకొస్తరు కద.. అప్పుడు నడిరోడ్డు మీద నిలబెడుతం.. నీళ్ల కోసం కొట్లాటకు అవసరమైతే అసెంబ్లీకైనా వస్తం. ఇక్కడ దగ్గర దగ్గర వెయ్యి ఎకరాల దాక ఎండిపోయింది. ఈ రైతుల గోస ఎవలుసూడాలె' అంటూ పెన్‌పహాడ్ మండల రైతులు ప్రభుత్వంపై తమ ఆక్రోశాన్ని వెల్లగక్కారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలోని పలు తండాల్లో ఎండిన పంటలను పరిశీలించేందుకు మంగళవారం వెళ్లగా ఆయన ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. 'సర్కారు నీళ్లిస్తమంటే.. కాల్వ నీళ్లు వస్తయని నమ్మి పడెకరాల్లో వరి పొలం పెట్టిన. కాల్వ నీళ్లకు తోడు 10 బోర్లు కూడా పోసేవి. కానీ కాల్వ నీళ్లు రాలేదు. చుక్క నీరు పొలంలో పారలే. ఉన్న బోర్లు ఎండిపోయినయ్. పొలం ఎనకపట్టు పట్టింది. సూర్యాపేటలో కాంగ్రెస్ నేత దామోదర్‌రెడ్డి దగ్గరకు నీళ్ల కోసం పోయినం. మాకేసిర్రా ఓటు..

› 11వ పేజీలో

తాగునీళ్లు లేవు.. సాగునీళ్లు రావు!

- పచ్చని పంటలు ఎండుతున్నయ్
- మిషన్ భగీరథతో దూప తీర్చండి
- కరెంటు కోతలతో ప్రజల అవస్థలు
- రైస్ మిల్లులు కూడా నడుస్తలేవు
- సభలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఏకరువు
- సర్కారు తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం
- భూగర్భ జలం అడుగంటి నీటి ఎద్దడి
- మండలిలో మంత్రి పొన్నం వెల్లడి › 5

ఇప్పటికి రాలిన మట్టిపూలు 454

› 11

ఇద్దరు రైతుల బలవన్మరణం

గిట్టుబాటు ధర రాక.. అప్పులు భారమై..

జగిత్యాల జిల్లాలో రైతు రాజం ఆత్మహత్య

ములుగు జిల్లాలో ఉరేసుకున్న మిర్చి రైతు

విద్యుదాఘాతంతో ఇద్దరు రైతుల మృతి

ఎస్సీ వర్గీకరణకు ఆమోదం

రాష్ట్ర శాసనసభలో బిల్లు ఏకగ్రీవం

- దళితవర్గాల్లో హర్షాతిరేకం.. ఆది నుంచీ అండగా నిలిచిన బీఆర్ఎస్
- రాష్ట్రం ఏర్పడిన వెంటనే అసెంబ్లీలో తీర్మానం.. ప్రధానికి కేసీఆర్ వినతి
- ఎస్సీ వర్గీకరణపై 25 ఏండ్లుగా బీఆర్ఎస్‌ది ఒకే వైఖరి: ప్రశాంత్‌రెడ్డి
- కేంద్ర కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పెంచుతాం: సీఎం రేవంత్
- సామాజిక న్యాయంలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ: రాజనర్సింహ
- భవిష్యత్తులో జనాభా దామాషా ప్రకారం కోటా పెంచుతం: ఉత్తమ్

ఎస్సీ వర్గీకరణకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. దశాబ్దాల కల సాకారమైంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ సైతం సంపూర్ణ మద్దతు తెలిపి బాసటగా నిలిచింది. ఈ బిల్లు ప్రకారం.. ఎస్సీలను ఏ,బీ,సీ అనే మూడు గ్రూప్‌లుగా విభజించారు. ప్రస్తుతం ఎస్సీలకు అమలవుతున్న 15% రిజర్వేషన్లను ఏ గ్రూప్‌లోని 15 ఉప కులాలకు 1%, బీ గ్రూప్‌లోని 18 ఉపకులాలకు 9%, సీ గ్రూప్‌లోని 26 ఉప కులాలకు 5% చొప్పున రిజర్వేషన్ అమలవుతుంది. బిల్లుకు అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం తెలపడంతో దళితవర్గాల్లోనే కాకుండా, రాజకీయవర్గాల్లోనూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

హైదరాబాద్, మార్చి 18 (నమస్తే తెలంగాణ):ఎస్సీలకు ప్రస్తుతం 15% రిజర్వేషన్ అమలవుతున్నది. అయితే, ఆ కోటాలో మాల కులస్తులే ఎక్కువగా లబ్ధి పొందుతున్నారనే చర్చ 1970వ దశకంలోనే మొదలైంది. అది క్రమేణా ఊపందుకున్నది. జనాభాపరంగా మాలల కన్నా మాదిగల సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికీ, విద్య, ఉద్యోగావకాశాల్లో తక్కువ వాటా పొందుతుండటం వర్గీకరణ ఉద్యమానికి బీజం వేసింది. తమకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టాలంటూ మాదిగలు పోరుబాట పట్టారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై 1995లో అప్పటి ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు కమిషన్‌ను నియమించింది. మాదిగల వాదన నిజమేనని సమర్థిస్తూ ఆ కమిషన్ 1996లో నివేదికను సమర్పించింది. దాని ఆధారంగా ఉమ్మడి రాష్ట్రంలో 1997 జూన్‌లో ఆనాటి టీడీపీ (ఎన్‌డీఏ భాగస్వామి) ప్రభుత్వం 15% ఎస్సీ కోటాను ఏ,బీ,సీ,డీగా విభజిస్తూ జీవో విడుదల చేసింది. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. అవిభాజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఈ చట్టాన్ని ఏకగ్రీవంగా ఆమోదించగా, రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ ఆమోదంతో

› 2వ పేజీలో

మహిళా జర్నలిస్టుల విడుదల

› 3

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Venkobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 62	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
	96	171
	Retail Live Bird kg	Skin Less kg
	118	195

Conditions Apply.
Issued in the interest of consumers

కేసీఆర్.. గుడి సూపర్

- యాదగిరిగుట్ట ఆలయంపై ఉభయ సభల్లో ప్రశంసలు
- కేసీఆర్ అభిలాషతో నిర్మాణం: మండలి చైర్మన్ గుత్తా
- అద్భుతంగా కట్టారు: కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్
- కేసీఆర్ కృషిని మర్చిపోవడం బాధాకరం: ఎంబిఎం
- ఆలయాన్ని అభివృద్ధి చేసింది కేసీఆరే: మంత్రి సురేఖ
- గుట్టకు గొప్ప ప్రాచుర్యం: కాంగ్రెస్ సభ్యుడు శ్రీహరి
- ఆలయం నిర్మాణం వల్లే ఆదాయం: సీపీఐ కూనంనేని

హైదరాబాద్, మార్చి 18 (నమస్తే తెలంగాణ): రాజుల కాలంలో శ్రీకృష్ణదేవరాయలు ఊరూరా గుడులు, గోపురాలు నిర్మించేవారని విన్నాం. ఇప్పుడు అభినవ శ్రీకృష్ణదేవరాయలు కేసీఆర్ ఆ భాగ్యాన్ని చూసే అదృష్టం మనకు కల్పించారు. ఆయన ఆ దేవదేవుడికి చేసిన సేవకు గుర్తింపు దక్కింది. తెలంగాణ ఇలవేల్పు యాదగిరిగుట్టను పునర్నిర్మించి, ఆలయానికి పూర్వవైభవం తీసుకొచ్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిని రాష్ట్ర అసెంబ్లీ కొనియాడింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో యాదగిరిగుట్ట పునర్వైభవానికి పునాది వేసిన కేసీఆర్‌ను శాసనమండలి,

› 3వ పేజీలో

కేసీఆర్ పాలనలోనే సామాజిక న్యాయం

రేవంత్ మంత్రివర్గంలో లంబాడీలు ఉండొద్దా? › 2

నేనూ రేస్‌లో ఉన్న: కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలునాయక్

పార్టీ ఫిరాయించలే.. కాంగ్రెస్‌లో చేరలే!

ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న!

సుప్రీంకోర్టులో గూడెం మహిపాల్‌రెడ్డి అఫిడవిట్ › 6

కొత్త పింఛన్లు ఇప్పట్లో లేవ్!

- పెంచేందుకు ఇంకా మూడేండ్ల సమయం ఉన్నది
- కొత్త పింఛన్ దరఖాస్తుల వెబ్‌సైట్ పనిచేస్తలేదు › 6
- గత సర్కార్ ఇచ్చిన పింఛన్లనే కొనసాగిస్తున్నం
- శాసనమండలిలో స్పష్టంచేసిన మంత్రి సీతక్క

నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దన్నరట

- 'యువ వికాసం' ప్రారంభంలో భట్టి వ్యాఖ్యలు › 3
- సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న విమర్శలు
- బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన జాబ్ నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇచ్చి పోజులా?
- ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలిచ్చారా?
- జాబ్ క్యాలెండర్ ఏమైందని నిలదీత
- సర్కారుపై నిరుద్యోగుల మండిపాటు

మంత్రుల హడావుడి

మోటర్ల పీటముడి

- దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ అభాసుపాలు
- కేసీఆర్ ప్రాజెక్టు... కాంగ్రెస్ సర్కారు ఆత్రం
- ట్రయల్ రన్ లేకుండానే ప్రారంభానికి రెడీ
- సాఫ్ట్‌వేర్ బదులుగా మాన్యువల్‌గా ఆన్ రన్ కాని దేవన్నపేట పంప్‌హౌస్ మోటర్లు
- అయ్యేదాకా రాజధానికి పోమన్న మంత్రులు
- వరంగల్ నిట్ అతిథిగృహంలోనే మకాం
- ఎలాగైనా నీళ్లు పోయించాలని బుజ్జగింపు
- 2 రోజుల వరకూ కష్టమే అంటున్న ఇంజినీర్లు

వరంగల్, మార్చి 18(నమస్తే తెలంగాణ ప్రతినిధి): సాగునీటి నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి తన డొల్లతనాన్ని స్పష్టం చేసింది. ప్రాజెక్టులను నిర్మించే పనులను ఎలాగూ చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం... బీఆర్ఎస్ పూర్తి చేసిన వాటిని ప్రారంభించే విషయంలోనూ అభాసుపాలైంది. కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులను తమ గొప్పలుగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ మరోసారి అదే పని చేయబోయి నవ్వుల పాలైంది. దేవాదుల ప్రాజెక్టు పరిధిలోని మూడో దశ ఆయకట్టు

› 10వ పేజీలో